



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 362, పేజీలు - 08

సోమవారం, మే 26, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





# నిన్న జగన్.. నేడు కేటీఆర్

## - అన్నలు వదిలిన "బాణాలు"



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో కుటుంబ రాజకీయాలు కాంగ్రెస్ మినహా ఎక్కువగా ప్రాంతీయ పార్టీల్లో కనిపిస్తాయి. ఉత్తరప్రదేశ్లో సమాజ్వాదీ పార్టీ, ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, వైసీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ ఇలా అనేక కుటుంబ పార్టీలు ఉన్నాయి. కీలక పదవులన్నీ కుటుంబ సభ్యులకే దక్కుతాయి. అయితే ఈ క్రమంలో పదవుల, ఆస్తుల విషయంలో గొడవలతో విడిపోయిన సందర్భాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇదే విషయంలో ఇద్దరు కీలక నేతలు తమ ఎదుగుదలకు కృషి చేసిన చెల్లెళలను పక్కన పెట్టేశారు.

### షర్మిలను దూరం కొట్టిన జగన్..

2019లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. అంతకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర, జగన్ జైల్లో ఉన్నప్పుడు ఆయన చెల్లెలు వైఎస్.షర్మిల చేపట్టిన పాదయాత్ర ఎంతో ఉపయోగపడింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ సీఎం అయ్యారు. అన్నయ్య తన కష్టానికి గుర్తింపు ఇస్తాడని షర్మిల ఆశించారు. కానీ, అధికారంలో ఉండగానే తల్లిని, చెల్లిని దూరం పెట్టారు. అధికారంలో జోక్యం చేసుకునే అవకాశం ఇవ్వలేదు. కనీసం ఏ పదవి కూడా అప్పగించలేదు. దీంతో అలిగిన షర్మిల ఆంధ్రాను వీడారు. తెలంగాణకు వచ్చి సొంత పార్టీ పెట్టారు. పార్టీను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కష్టపడ్డారు. పాదయాత్ర చేశారు. ఈ క్రమంలో జగన్, షర్మిల మధ్య ఆస్తుల విషయంలో గొడవలు పెరిగాయి. దీంతో షర్మిల పార్టీని కాంగ్రెస్లో విలీనం చేసి ఏపీకి వెళ్లిపోయారు.

### ఇప్పుడు కవిత..

ఇక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతలో కేసీఆర్తోపాటు అనేక మంది ఉన్నారు. కేసీఆర్ కుటుంబంలో ఆయన కూతురు కవిత కూడా ఉద్యమానికి ఊపిరులూదారు. జాగృతి ద్వారా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తూ మహిళలను ఉద్యమంవైపు నడిపించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో ఆమె పాత్ర కూడా కాదనలేనిది. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. కవితకు కేసీఆర్ ఎంపీ టికెట్ ఇచ్చి నిజామాబాద్

2లో..

---

## మారుతున్న భారతదేశ

# ముఖచిత్రం

## - మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశం మాత్రమే కాదు ప్రపంచమంతా ఆపరేషన్ సిందూర్ గురించి ఆసక్తిగా చూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉగ్రవాదాన్నిఅంతం చేయడం దేశంలోని ప్రతిపౌరుడి సంకల్పమని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం సంఘటితమైందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోదీ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వసం చేయడలో అద్భుతమైన పరాక్రమం ప్రదర్శించి దేశాన్ని ఉన్నతంగా నిలిపిందన్నారు.

### ఆపరేషన్ సిందూర్ సైనిక మిషన్ కాదు

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంగా మనం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని

2లో..

---

## రెండు భాగాలుగా

# జీహెచ్ఎంసీ.?

## - రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం, హైదరాబాద్ అభివృద్ధి కొరకు అనేక నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతుంది. అలానే పాలన సౌలభ్యం కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్ తాజాగా తఓ సంచలన నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అదే గ్రేటర్ హైదరాబాద్

2లో..

---

# 'మన్ కీ బాత్' లో 'యోగాంధ్ర-2025' ప్రస్తావన

## - ప్రధాని మోదీకి థాంక్స్ చెప్పిన చంద్రబాబు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఏపీకి చెందిన 'యోగాంధ్ర–2025' కార్యక్రమాన్ని ప్రస్తావించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'యోగాంధ్ర–2025' లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ

2లో..

---

# జగన్ అరెస్ట్కు 'అక్కడే బ్రేక్'.?

## - ఊహించని రాజకీయం.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతోంది. ఇటు వైసీపీ నేతల పైన వరుస కేసులు నమోదు అవుతున్నాయి. లిక్కర్ కేసులో వైసీపీ ముఖ్య నేతలకు ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే పలువురు అరెస్ట్ అయ్యారు. జగన్ సైతం ఈ కేసులో అరెస్ట్ ఖాయం అంటూ పెద్ద ఎత్తున పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. జగన్ ఈ అరెస్ట్ వార్తలపైన స్పందించారు. తాను విజయవాడలోనే ఉన్నానని ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. అయితే, జగన్ అరెస్ట్ సాధ్యమేనా ఏం జరుగుతోంది.

### - జగన్ అరెస్ట్ పై

లిక్కర్ కేసు ఏపీలో సంచలనంగా మారుతోంది. సిట్ విచారణ లో భాగంగా జగన్ సన్నిహితులు పలువురు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో అన్నీ తామై వ్యవహరించి న మాజీ ఐఏఎస్ ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ తో ఈ కేసు కీలక మలుపు తీసు కుంది. ఇదే సమయంలో ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకోవటం మరో ఆసక్తి కర పరిణామం.

2లో..

---

# మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలపై విచారణ

## - ఆదేశించిన ప్రభుత్వం, కమిటీ ఏర్పాటు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తెలంగాణలో తనకు ఎదురైన చేదు అనుభవంపై చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్ నేతృత్వంలో కమిటీ నియమించింది. ఈ విచారణ కమిటీలో సభ్యులుగా ఐపీఎస్ రెమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ ఉన్నారు. ఈ కమిటీ మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లను అడిగి పోటీల నిర్వహణ తీరును తెలుసుకోనుంది. ఈవెంట్ కోసం విదేశాల నుంచి ఇక్కడికి వచ్చిన వారు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అందగత్తెలను ఆరా తీయనున్నారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్ మిల్లా మాగీ ఆరోపణల్లో

2లో..

---

## ప్రభుత్వ ఉద్యోగులపై

# వరాల జల్లులు

## - జూన్ 2 నాడు పలు అంశాలపై కీలక ప్రకటన
## - ఆత్రుతగా ఎదురు చూస్తున్న ఉద్యోగులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పడానకి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ప్రభుత్వ ఉద్యోగులపై వరాల జల్లు కురిపించేందుకు రెడీ అయినట్లు సమాచారం. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న స్వయంగా కీలక ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పడానికి రెడీ అవుతున్నారు. వారు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ డియర్నెస్ అలవెన్స్ (డీఏ) లలో ఒకదాన్ని విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే ఆర్థిక శాఖ సమీక్ష జరిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. డీఏ ప్రకటనతో పాటుగా ఉద్యోగులకు సంబంధించిన ఇతర బకాయిల చెల్లింపులు, అలానే పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాల విడుదలపై కూడా రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటుగా ప్రభుత్వ ఉద్యోగులు,

2లో..

---

# కేసీఆర్తో కేటీఆర్ కీలక భేటీ

## - ఆ అంశాలపైనే చర్చ.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. ఆదివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్కు వెళ్లిన కేటీఆర్ ఆయనతో పలు అంశాలు చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్తో కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కవిత రాసిన లేఖ తొలుత వైరల్ కాగా ఆ తర్వాత కవిత చేసిన కామెంట్స్ మరింత చర్చకు దారి తీశాయి. కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయని కవిత చేసిన కామెంట్స్పై రాజకీయ వర్గాల్లో, బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చ

2లో..

---

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

## - ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో టీజీ ఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మెకానికల్ ఇంజినీరింగ్లో పోతుగంటి కార్తిక్, సివిల్ ఇంజినీరింగ్లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్లో శ్రీకాంత్, ఫార్మసీలో ఐలి చందన, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కట్లే రేవతి, బీఎస్సీ మ్యాథ్స్లో సంతోష్ కుమార్, మెటలర్జికల్ ఇంజినీరింగ్లో తోట సుబ్రహ్మణ్యం, కెమికల్ ఇంజినీరింగ్లో లెంక తేజ సాయి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్లో రాపర్తి

2లో..

---

## ట్రూ హీరోతో కలిసి

# భోజనం చేశా

## - పవన్ కళ్యాణ్ ట్వీట్

2లో..



# నిన్న జగన్.. నేడు కేటీఆర్

నుంచిగెలిపించారు. అయితే కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తే కవితను మంత్రిని చేయాలని కూడా భావించారు. కానీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. అయినా కేసీఆర్ ఎన్డీఏలో చేరేందుకు యత్నించారు. కానీ ప్రధాని మోదీ పెద్దగా పట్టించుకోలేదు. దీంతో కవితను కేంద్ర మంత్రిని చేయాలన్న కోరిక నెరవేరలేదు.

### రెండోసారి అధికారంలోకి..

ఇక 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్.. మరింత మెజారిటీతో అధికారంలోకి వచ్చారు. దీంతో 2019 జరిగిన లోక్సభ ఎన్నికల్లో కవితను మరోసారి పార్లమెంటుకు పంపాలని ఈసారి కేంద్ర మంత్రి పదవి వస్తుందని భావించారు. కానీ, కవిత నిజామాబాద్ లోక్సభ స్థానంలో ఓడిపోయారు. కూతురి బాధ చూడలేక కేసీఆర్ తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు.

### కవితకే అనే పోటీ..

ఇక బీఆర్ఎస్ పార్టీలో పవర్ పాలిటిక్స్ మొదలయ్యాయి. కవిత, అన్న కేసీఆర్, అల్లుడు హరీశ్రావు మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత ఈ పోరు మరింత ఎక్కువైంది. ఏప్రిల్లో నిర్వహించిన పార్టీ సిల్వర్జూబ్లీ వేడుకల్లో కేసీఆర్ తన వారసుడిగా కేటీఆర్ను ప్రమోట్ చేశాడు. ఇది కవితకు నచ్చలేదు. దీంతో తండ్రికి ఆరు పేజీల లేఖ రాసింది.

### కవితను దూరం పెట్టిన కేటీఆర్..

కవిత కేసీఆర్కు లేఖరాయడంతోపాటు దానిని మీడియాకు లీక్ చేయడం, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు చేరాయని వ్యాఖ్యానించడం కేటీఆర్కు కోపం తెప్పించింది. దీంతో ఆయన కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంతృప్తి ఉంటే అంతర్గతంగా చర్చించాలిగానీ, బహిరంగ లేఖలు రాయడం, మీడియా ఎదుట మాట్లాడడం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. దీంతో కేటీఆర్, కవిత మధ్య గ్యాప్ మరింత పెరిగిందన్న చర్చ జరుగుతోంది. మొత్తంగా రాజకీయాల్లో దగ్గరగా ఉండే జగన్, కేటీఆర్.. తమ చెల్లెళ్లను మాత్రం రాజకీయాలకు దూరం చేయాలనీ చూస్తున్నారన్న చర్చ జరుగుతోంది.

# మారుతున్న భారతదేశ ముఖచిత్రం

ఇచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ అంటే కేవలం ఒక సైనిక మిషన్ కాదని, అది మన సంకల్పం, ధైర్యానికి ప్రతీక అని, మారుతున్న భారత దేశ ముఖచిత్రమని ప్రధాన మంత్రి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశమంతటా భక్తిభావం నింపిందని, జాతీయజెండాలతో సైన్యానికి అభినందనలు తెలియచేయడానికి పల్లెల నుంచి మహానగరాల వరకు కదలి వచ్చాయని చెప్పారు.

### ఆపరేషన్ సిందూర్ తో యువతలో దేశభక్తి

ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంతో ప్రభావితం చేసిందని, సైన్యంలో వాలంటీర్లుగా చేరేందుకు ఎందరో యువకులు ముందుకు వచ్చారని అన్నారు. ఇక మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న యుద్ధం గురించి మాట్లాడిన ప్రధాని మోదీ మావోయిస్టుల ప్రభావంతో చాలా గ్రామాలు బస్సు సదుపాయానికి దూరంగా ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని ప్రధాన మంత్రి చెప్పారు.

### మావోయిస్ట్ ప్రభావిత గ్రామానికి తొలిసారిగా బస్సు

మావోయిజానికి వ్యతిరేక సామూహిక పోరాటంతో అలాంటి ప్రాంతాలకు కూడ ప్రాథమిక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయంటూ, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాటేఝరి గ్రామాన్ని ఉదహరించారు. అ ఊరికి మొదటిసారిగా చేరుకున్న బస్సుకు స్థానికులు డప్పులతో స్వాగతం పలికారని చెప్పారు. బస్సు రాకతో తమ జీవితం సుఖవంతంగా సాగుతుందని గ్రామస్తులు చెబుతున్నారని అన్నారు.

### డ్రోన్ దీదీలు స్కై వారియర్స్

ఇక ప్రధాని మోదీ గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించారు. వారు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు.

### యోగా దినోత్సవంపై ప్రధాని మోదీ

వచ్చే నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని యోగా జీవన విధానాన్ని మారుస్తుందని, ఇప్పటిదాకా యోగాకు దూరంగా ఉన్నవారు దానికి అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల క్రితం 2015 జూన్ 21న ప్రారంభమైన యోగా దినోత్సవం ఎంతో ఆదరణ పొందుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించిందని, విశాఖపట్నంలో జరిగే 'యోగదినోత్సవం'లో పాల్గొనే అవకాశం తమకు లభిస్తోందని ప్రధాన మంత్రి వెల్లడించారు.

### ఆయుర్వేదంపై ప్రధాని మోదీ చెప్పిందిదే

యోగాతో పాటు ఆయుర్వేదాన్ని మరింత అభివృద్ధి చేయవలసి ఉందని ప్రధాని మంత్రి అన్నారు. ఈ నెల 24 న దీనిపై ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ తులసీభాయ్ సమక్షంలో అవగాహన పత్రాలపై సంతకాలు జిరిగాయని గుర్తు చేశారు. దీంతో ఆయుష్ ప్రపంచ వ్యాప్తంగా మరింత మందికి చేరేందుకు వీలువుతుందని అన్నారు. ఇంకా ఎన్నో ఆసక్తికర అంశాలను ప్రధాని మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో పేర్కొన్నారు.

# ట్రూ హీరోతో కలిసి భోజనం చేశా

## - పవన్ కళ్యాణ్ ట్వీట్

అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సంకీర్ణ కూటమి ఏర్పాటు చేసిన ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలోని హెూటల్ అశోకలో ఈ భేటీ ఏర్పాటైంది. బీజేపీ, ఎన్డీఏ సంకీర్ణ కూటమి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు దీనికి హాజరయ్యారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు ఇందులో పాల్గొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ కావడం వల్ల ఏపీ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్.. దీనికి హాజరయ్యారు. భారత్ 4.18 ట్రిలియన్ల స్థూల జాతీయోత్పత్తితో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడం పట్ల వాళ్లంతా హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేశారు.

ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని ప్రశంసించారు. మోదీ దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఎన్డీఏ కేంద్రంలో అధికారంలో వచ్చిన 2014 నుండి దేశం పురోగతి సాధిస్తూనే వస్తోందని, ప్రగతిశీల పాలనకు ఇది నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు. దశాబ్ద కాలంలో ఎన్డీఏ సుపరిపాలన కింద భారత్ వృద్ధి నిరంతరాయంగా కొనసాగుతూ వస్తోందని ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు గుర్తు చేశారు.

సరికొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, డిజిటల్ లావాదేవీల వంటి ఎన్నో ఘన విజయాలను భారత్ అందుకుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఆర్థిక విజయం కాదని, అంతకు మించినదని వ్యాఖ్యానించారు. ఆధునిక భారత్ సాధిస్తోన్న పురోగమనానికి, ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి, వికసిత్ భారత్ - 2047 వైపు నడిపించడానికి ప్రధాన అడుగు పడిందని చెప్పారు. ఈ సమావేశం భోజన విరామ సమయంలో ప్రధాని మోదీని కలిశారు పవన్ కల్యాణ్. ఆయనతో కలిసి భోజనం చేశారు.

మోదీ, పవన్ కల్యాణ్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీలిక వర్గ నాయకులు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ ఒకే టేబుల్ పై భోజనం చేశారు. ఈ ఫొటోను తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ లో పోస్ట్ చేశారు పవన్ కల్యాణ్. భారత ట్రూ హీరోతో కలిసి భోజనం చేశానని చెప్పారు. మోదీని నిజమైన హీరోగా అభివర్ణించారు. దేశం పట్ల ఆయనకు ఉన్న ప్రేమ, నిబద్ధత తామందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారాయన.

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

చందన, మైనింగ్ ఇంజినీరింగ్లో కుర్మ అక్షయ మొదటి ర్యాంకు సాధించారు.కాగా, టీజీ ఈసెట్ పరీక్ష మే 12న జరగగా 18,998 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

ఈసెట్లో వచ్చిన ర్యాంకు ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఈ, బీఫార్మసీ కోర్సుల్లో నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు కల్పించనున్నారు.

# జగన్ అరెస్ట్కు 'అక్కడే బ్రేక్'.?

ఇటు జగన్ అరెస్ట్ ఖాయమంటూ ప్రచారం సాగుతోంది. తాజాగా మీడియా సమావేశంలో ఇదే అంశం పైన స్పందించిన జగన్ తాను విజయవాడలోనే ఉన్నానని ఎవరు అడ్డుకుంటున్నారని, వెల్ కం అంటూ వ్యాఖ్యానించారు. అటు మంత్రివర్గ సమావేశ సమయంలో లిక్కర్ స్కాం పైన ఎవరూ మాట్లాడ వద్దని మంత్రులకు చంద్రబాబు నిర్దేశించారు.

### విచారణలో కీలకంగా

లిక్కర్ కేసు విచారణ, అరెస్ట్ లు పైన జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. లిక్కర్ కేసులో సీఎంఓ కు ఒక్క ఫైల్ వచ్చిందని ఒక్క సంతకం ఉందని చంద్రబాబు నిరూపించగలరా అంటూ సవాల్ చేసారు. ధనుంజయ రెడ్డి అసలు ఎక్సైజ్ వ్యవహారాలు పర్యవేక్షించలేదని జగన్ చెప్పుకొచ్చారు. కాగా, మరో వైపు లిక్కర్ కేసు విచారణలో భారీగా లావా దేవీలకు సంబంధించి ఆధారాలు దొరికి నట్లు కథనాలు ప్రచురితం అవుతున్నాయి. అయితే, జగన్ ప్రమేయం పైన ఎలాంటి ఆధారాలు ఉన్నాయనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. మద్యం వ్యవహారాల్లో తాను ఎక్కడా సంతకం చేయ లేదని చెబుతున్న జగన్ పరోక్షంగా వస్తున్న ఆరోపణల్లో తనకు ఎలాంటి ప్రమేయం లేదని సంకే తాలు ఇచ్చే ప్రయత్నం చేసారు. అయితే కేసులో ఇప్పటికే కసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, వాసుదేవరెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా జగన్ అరెస్ట్ కు సిద్ధ పడతారా లేదా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

### రాజకీయ ప్రభావం

వారిచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా అరెస్ట్ చేస్తే న్యాయ స్థానాల్లో ఎంత మేర బలంగా నిలబడతాయనేది కీలక అంశంగా మారుతోంది. ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. జగన్ అరెస్ట్ వంటి అంశంలో మూడు పార్టీల అభిప్రాయం కూడా కీలకం కానుంది. జగన్ అరెస్ట్ ద్వారా రాజకీయంగా చోటు చేసుకునే పరిణామాల పైనా చర్చ జరుగుతోంది. బీజేపీ ముఖ్య నేతలతో ఈ అంశం పైన చర్చల వేళ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం పైన ముందుకు వెళ్లాలని సూచించినట్లు ప్రచారం సాగుతోంది. రాజకీయంగా జగన్ కు ఏ చిన్న అవకాశం ఇవ్వ కూడనేది కూటమి ముఖ్యుల ఆలోచన. జగన్ ను అరెస్ట్ చేసినా బెయిల్ పైన బయటకు వచ్చిన తరువాత రాజకీయంగా తీసుకునే నిర్ణయాలు ప్రజా స్పందన పైనా అంచనా వేస్తున్నారు. దీంతో, పూర్తి స్థాయి ఆధారాలు భవిష్యత్ పరిణామాల పైన ఒక స్పష్టతకు వచ్చిన తరువాతనే జగన్ అరెస్ట్ విషయంలో నిర్ణయం జరిగే అవకాశం ఉందని కూటమి నేతలు భావిస్తున్నారు.

# 'మన్ కీ బాత్' లో ' యోగాంధ్ర-2025' ప్రస్తావన

ఐక్యంగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ యోగా శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. వంద పర్యాటక ప్రదేశాలతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవమైన జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న వేడుకలకు హాజరు కావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్టు చేశారు. యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, విశాఖలో ప్రధాని మోదీకి స్వాగతం పలకడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

# రెండు భాగాలుగా జీహెచ్ఎంసీ.?

మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)ని రెండుగా విభజించేందుకు రెడీ అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రేవంత్ సర్కార్ హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్) వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. దీనిలో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు రెడీ అవుతోంది. ఇదే జరిగితే ప్రస్తుతం 625 చదరపు కిలోమీటర్లుగా ఉన్న జీహెచ్ఎంసీ పరిధి 2 వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. అప్పుడు హైదరాబాద్ దేశంలోనే అతి పెద్ద నగరంగా నిలుస్తుంది.హైదరాబాద్ విస్తీర్ణం ఈ స్థాయిలో పెరిగే పాలన కష్టం అవ్వడమే కాక అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా ముందుకు సాగవు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతోన్నట్లు సమాచారం. కార్పొరేషన్ల విలీనంతో జీహెచ్ఎంసీ పరిధి పెరిగితే అప్పుడు పాలన సౌలభ్యం కోసం దాన్ని రెండుగా విభజించాలని భావిస్తోందట. జీహెచ్ఎంసీ విభజన విషయంపై అధ్యాయనం చేసేందుకు ఒక బృందం ఢిల్లీ, ముంబై నగరాల్లో పర్యటించేందుకు రెడీ అవుతోంది. ఆయ నగరాల విస్తీర్ణం, వాటి కార్పొరేషన్లు పనిచేసే తీరుపై ఈ బృందం అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. ఇక ఇప్పటికే ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం దాదాపు ఖరారు అయిన సంగతి తెలిసిందే. వీటి విలీనం తర్వాత మొత్తాన్ని ఒక కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండుగా విభజించడమా అనేదానిపై ప్రస్తుతం జోరుగా చర్చ సాగుతోంది. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది ఓఆర్ఆర్ వెంబడి ఉన్న 51 గ్రామాలను దాని లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయ్యింది.

## మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ

# ఆరోపణలపై విచారణ

ఏ మేరకు నిజం ఉందన్న వివరాలను ఈ కమిటీ తెలుసుకోనుంది. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్, తెలంగాణ ప్రభుత్వంపై ఇంగ్లాండ్ భామ మిల్లా మాగీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈవెంట్కు వచ్చిన తనను వేశ్యలా ట్రీట్ చేశారని, దారుణ అనుభవం ఎదురైందని ఆరోపిస్తూ ఆమె ఇంగ్లాండ్కు తిరిగి వెళ్లిపోయారు. మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్ లో ఎవరెవరు ఉన్నారు.

ఆరోజు ఆమెతో కూర్చున్న వారి పేర్లతో పాటు పూర్తి వివరాలను కమిటీ సేకరించి పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి అందించనుంది. ఆ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### వేశ్యలా చూస్తున్నారని మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలు

హైదరాబాద్లో మిస్ వరల్డ్ ఈవెంట్కు హాజరైన తనకు చేదు అనుభవం ఎదురైందని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపించారు. రిచెస్ట్ పర్సన్స్ అయిన పురుష స్పాన్సర్లను ఎంటర్టైన్ చేయాలనడంతో ఒత్తిడికి గురైనట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్పై ఆరోపణలు చేశారు. అసలు తాము ఇక్కడికి ఎందుకు వచ్చామో అర్థం కావడం లేదని, ఇవేం పోటీలంటూ అందాల పోటీల మధ్యలోనే ఆమె వైదొలిగి ఇంగ్లాండ్కు వెళ్లిపోయారు.

ఈవెంట్ మధ్యలోనే వెళ్లిపోయిన మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణల్ని బ్రిటన్ మీడియా రిపోర్ట్ చేయడంతో వివాదం బయటపడింది. అయితే మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే మాత్రం మిస్ ఇంగ్లాండ్ చేసిన ఆరోపణల్ని తీవ్రంగా ఖండించారు. ఆమె నిరాధార ఆరోపణలు చేశారంటూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సైతం మిల్లా మాగీ వ్యాఖ్యల్ని తోసిపుచ్చారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై వరాల జల్లులు

వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ సర్కార్ కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకువచ్చేందుకు రెడీ అవుతోంది. దీనిపై జూన్ 2న ప్రకటన ఉండే అవకాశం ఉంది అంటున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారాల కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో ముగ్గురు ప్రభుత్వ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే ఈ కమిటీ ఇప్పటికే అనేకసార్లు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై వారి అభ్యర్థనలను విన్నది.

ఈ కమిటీ ఉద్యోగుల ముఖ్యమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించినట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. త్వరలోనే ఈ కమిటీ ఉద్యోగులు సమస్యల గురించి సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నివేదికను ఆమోదించిన తర్వాత.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాల వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ ప్రకటనలు అన్ని జూన్ 2న న వెలుడే అవకావం ఉందంటున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ ఉద్యోగులు పండగ చేసుకుంటారని అంటున్నారు. అంతేకాక రేవంత్ రెడ్డి చేసే ప్రకటన వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ది పొందుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కేసీఆర్తో కేటీఆర్ కీలక భేటీ

జరుగుతుంది. దీంతో బీఆర్ఎస్లో అంతర్గతంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఎమ్మెల్సీ కవిత లేఖ, ఆ తర్వాత ఆమె చేసిన కామెంట్స్పై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించినట్టుగా తెలుస్తోంది. కవిత అంశం కుంటుంబ వ్యవహారం కూడా కావడంతో ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి?, పార్టీ శ్రేణులకు సూచించాల్సిన అంశాలు ఏమిటి? అనే విషయాలను ఇరువురు చర్చించినట్టుగా సమాచారం. ముఖ్యంగా పార్టీలో అంతర్గంతంగా చోటుచేసుకుంటున్న వివాదాలకు ఎలా ముగింపు పలకాలనే దానిపైనే కేసీఆర్, కేటీఆర్ల మధ్య చర్చ జరిగి ఉంటుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు రావాల్సిందిగా కేసీఆర్, హరీష్ రావులకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కూడా కేసీఆర్, కేటీఆర్ల మధ్య చర్చ జరిగినట్టుగా తెలుస్తోంది. ఇక, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ తర్వాత హరీష్ రావు కూడా అసంతప్తృప్తితో ఉన్నారనే ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కేటీఆర్ కూడా హరీష్ రావు నివాసానికి వెళ్లడంతో ఆయనకు సర్దిచెప్పేందుకు వెళ్లారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే ఏది ఏమైనా గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా గులాబీ పార్టీ శ్రేణులను మాత్రం ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# ఇంద్రాదేవి ఆలయంలో ఆదివాసీల విత్తనాల పూజలు షురూ



ఇంద్రవెల్లి : ఆదివాసుల సంప్రదాయం ప్రకారం ఇంద్రవెల్లి మండలంలోని ఇంద్రాదేవి ఆలయంలో వానాకాలం విత్తనాల పూజలు మొదలయ్యాయి. ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలంతోపాటు ఉట్నూర్ , నార్నూర్, గూడిహత్నూర్, సిరికొండ మండలాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు కుటుంబ సమేతంగా ఇంద్రాదేవి ఆలయానికి భారీగా చేరుకున్నారు. ఆలయంలో అన్ని రకాల విత్తనాలకు పూజలు నిర్వహించారు. అనంతరం విత్తనాలతోపాటు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వానాకాలంలో సాగు చేసే పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. ఆలయం ఆవరణలో వంటలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన కారు..

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

ఇవాళ (ఆదివారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లా లోని కుంజంపట్టి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు రోడ్డు దాటుతుండగా అతి వేగంగా దూసుకొచ్చిన కారు వీరిని ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీశారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మధురై పోలీసు సూపరింటెండెంట్ అరవింద్ తెలిపారు. ఒకే కుటుంబంలోని నలుగురు వ్యక్తులు ఒకేసారి మరణించడంతో వారి స్వగ్రామంలో విషాదం అలుముకుంది. కాగా ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసన

ఎదులాపురం : కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ముఫ్తీ సర్దార్ రెహమాని ఖాస్మీ డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద భారీ మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ సర్దార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాల రాస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా కేంద్రం వక్ఫ్ ఎమెండ్మెంట్ బిల్లును ఆమోదించిందని అన్నారు. వక్ఫ్ బిల్లు సవరణ బిల్లు రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు అఫ్సర్, సిరాజ్ ఖాద్రి, ఆరిఫ్, మహమ్మద్ రోహిత్, షానవాజ్, సలీం, తదితరులున్నారు .

# హైదరాబాద్ - శ్రీశైలం హైవేపై జింక మృతి



కందుకూరు : రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్ర జంతువు జింక మృతి చెందింది. హైదరాబాద్ - శ్రీశైలం రహదారిపై మండల పరిధిలోని రాచులూరు గేటు సమీపంలో గల పెద్దమ్మ గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో జింక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన జింక రోడ్డుపై పడి ఉండడంతో సమాచారం అందుకున్న గుమ్మడవెల్లి ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం రాచులూరు పశువైద్యాధికారి షాహిన్ షేక్కు సమాచారం అందజేసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ఆయన మృతి చెందినది మగ జింకగా నిర్ధారణ చేసి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి ఫారెస్ట్ ఆఫీసర్కు అప్పగించారు. అనంతరం ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, గుమ్మడవెల్లి ఫారెస్ట్ భూమిలో పూడ్చిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారుల వెంట వెళ్లే వాహనాలు ఫారెస్ట్ ఉన్నచోట నిదానంగా వెళ్లాలని సూచించారు. ప్రమాదం జరిగిన చోట సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని పరిశీలించి వాహనాన్ని గుర్తిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న

# టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్

- అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోరా.?
- కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు









హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అంబర్ పేట నియోజకవర్గం లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్ కి టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ క్రిష్టయ్యకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా





అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో కాసులకు కక్కుర్తి పడి అంబర్ పేట నియోజకవర్గంలో అంబర్ పేట, బాగ్ అంబర్ పేట్, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ, వివిధ డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్నాయని స్థానిక ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్ పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమ సంపాదనకు మొగ్గు చూపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. నియోజకవర్గంలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోక అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ క్రిష్టయ్యల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ దివాకర్ కు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీచేసిన డిసి ఆదేశాలను లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గోల్నాక డివిజన్ మెయిన్ రోడ్డు పై నిర్మిస్తున్న నిర్మాణం పై దినపత్రికల్లో పలు కథనాలు ప్రచురించిన నామమాత్రంగా కూల్చివేతలు చేసి, సెల్లార్ నిర్మాణం చేపడుతున్న చర్యలు తీసుకోకుండా


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
27 Mar 2025 - Page 3
https://epaper.prajaprashna.com/clip/45020

అక్రమ నిర్మాణాలకు సహకరిస్తే
అధికారులకు సస్పెండ్ తప్పదు

- జోనల్ కమిషనర్ రవి కిరణ్
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న మన్ని ల పై వెంటనే చర్యలు తీసుకోండి
- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రాగానే స్పందించాలి
- రోడ్లు, ఫుట్ పాత్ లు కబ్జా చేసి నిర్మాణం చేస్తే కూల్చివేతలు తప్పవు

నామమాత్రము బిల్డింగ్ కు రంధ్రాలు కొట్టి అక్రమ నిర్మాణం కూల్చివేసామని ఫోటోలకు ఫోజులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. అక్రమ నిర్మాణమును కట్టవద్దని సెల్లార్ నిర్మాణాన్ని సీజ్ చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నల్లకుంట డివిజన్ భాయ్ అమ్మ గల్లీలో నిర్మిస్తున్న నిర్మాణానికి అనుమతులకు ఏమైనా పొంతన ఉన్నదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పటేల్ నగర్, అహ్మద్ నగర్, బాపునగర్, చెన్నారెడ్డి నగర్, రెడ్ బిల్డింగ్, నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎక్కడ కూడా ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం లేదని సెట్ బ్యాక్ లెవ్వని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా తూతూ మంత్రంగా బిల్డింగులకు రెండు రంధ్రాలు కొట్టి వచ్చి ఫోటోలకు ఫోజులిచ్చి అక్రమ నిర్మాణాలను అరికడుతున్నామని అధికారులకు తెలుపుతున్నారు తప్ప నియోజకవర్గంలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై ఏసీబీ ఎంక్వయిరీ జరిపియ్యాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికిన టౌన్ ప్లానింగ్ ఏసిపి దివాకర్, సెక్షన్ ఆఫీసర్ క్రిష్ణయ్యల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన వాటిపై తక్షణమే డిప్యూటీ కమిషనర్ దివాకర్ ఎంక్వయిరీ జరిపించి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన వాటిని సీజ్ చెయ్యాలని, రాజకీయ నాయకుల మాటలను టౌన్ ప్లానింగ్ అధికారులు వింటే జరగరాని సంఘటన జరిగితే దానికి బాధ్యులు రాజకీయ నాయకులు బాధ్యులవుతారా.? లేక టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులవుతారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నో ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా కాలయాపన చేసిన ఎసిపి పై సెక్షన్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అంబర్ పేట సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతారా.? ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి పై డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..

### కార్యకర్తలకు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచన



మన్సురాబాద్ : పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఏదో ఒక సమయంలో సముచిత స్థానం దక్కుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్వీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. పాండుగౌడ్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ పరిధి మోహన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు ఐక్యతతో ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కొత్తపేట డివిజన్‌లో పార్టీ ఎంతో బలోపేతంగా ఉందని తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా నాయకులు కృషి చేయాలని సూచించారు.

## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వీరబోగ వసంతరాయలు



మన్సురాబాద్ : ఎల్బీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్త, డాక్టర్ వీరభోగ వసంతరాయలు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్‌లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ వసంతరాయలుకు నియామక పత్రాన్ని అందజేశారు. ప్రముఖ వైద్యులు, సామాజిక కార్యకర్త, డాక్టర్ వీరభోగ వసంతరాయలు బీసీల హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంత రాయులు మాట్లాడుతూ.. బీసీ కులాలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కరుడు, కోశాధికారి పసుపులేటి కర్ణాకర్, ఉపాధ్యక్షులు రాణా నాగేష్ సింగ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గోగుల స్వామి, ఎల్బీనగర్ నియోజకవర్గం సభ్యులు దీకొండ గోపాల్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు..

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో కూలిన రూఫ్ భాగం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 1 వద్ద ఉన్న రూఫ్ కొంత భాగం కూలిపోయింది. దీంతో అక్కడున్న వ్యక్తులు భయంతో పరుగులుతీశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆదివారం తెల్లవారుజామున ఢిల్లీలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 1 వద్ద టెంట్ మాదిరిగా ఉన్న రూఫ్‌లోకి వర్షం నీరు చేరింది. దీంతో కొంతభాగం కూలిపోయింది. అందులో ఉన్న వర్షం నీరు అన్నివైపులా ప్రవహించింది. ఇది చూసి అక్కడున్న వ్యక్తులు భయంతో దూరంగా పరుగెత్తారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, ఢిల్లీలో భారీ వర్షం కారణంగా 17 అంతర్జాతీయ విమానాలతో సహా 49 విమానాలను దారి మళ్లించారు. వర్షం వల్ల విమానాశ్రయంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిలిచిందని, దీంతో విమాన కార్యకలాపాలపై ప్రభావం పడిందని ఢిల్లీ విమానాశ్రయం ఒక ప్రకటనలో తెలిపింది.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



ఘట్ కేసర్: రైలు ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో ఇవాళ జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో రైలు పట్టాల పక్కన నడుస్తున్న ఒక వ్యక్తి(60)ని గోల్కొండ ఎక్స్ ప్రెస్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. మృతుడు ప్యాంట్ మాత్రమే ధరించి ఉన్నాడని, ఎత్తు 5.6 అడుగులు, చామని ఛాయ రంగు, బట్టతల, తెల్లని గడ్డంతో ఉన్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ ఇన్ స్పెక్టర్ 8712658581, దర్యాప్తు అధికారి 9666 280808 లను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుపుతున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపారు.

## మళ్లీ రోడ్లపై ప్రత్యక్షమైన డస్ట్‌బిన్‌లు..

# పెరుగుతున్న పారిశుద్ధ్య సమస్య

ముషీరాబాద్ : బస్తీ ప్రధాన కూడళ్లలో మళ్లీ డస్ట్‌బిన్‌లు ప్రత్యక్షమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడళ్లలోని చెత్తకుప్పలు, డస్ట్ బిన్‌లను తొలగించి డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా మారిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కూడళ్లలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఇష్టమొచ్చినట్లుగా చెత్త పడేసి వెళ్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోతుంది. గతంలో హైదరాబాద్ మహానగరాన్ని డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా చేయడానికి జీహెచ్ఎంసీ అధికారులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి చెత్తనే సేకరించారు. అనంతరం కూడళ్లలో డంపింగ్ పాయింట్లను తీసేశారు. డస్ట్ బిన్లను తొలగించి అయా ప్రాంతాలను శుభ్రం చేసి, ఆ ప్రాంతాల్లో ముగ్గులు వేసి, చెత్త రహిత ప్రాంతాలుగా మైక్‌ల్లో ప్రచారం చేసి బస్తీలు, కాలనీలను చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దారు. ఇటీవల జీహెచ్ఎంసీ మళ్లీ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం వల్ల పారిశుద్ధ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంతవరకు చెత్త రహిత ప్రాంతాలుగా ఉన్న బస్తీలో మళ్లీ పారిశుద్ధ్య సమస్య కనిపిస్తుంది. డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇష్టం వచ్చినట్లు చెత్తబడిచేస్తున్నారు.

ఆటోరిక్షాలు, రిక్షాలకు వేయాల్సిన చెత్త డస్ట్ బిన్లలో పడవేస్తున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ డస్ట్ బిన్ల కొనుగోలు చేసి పలుబస్తీలో ఏర్పాటు చేసింది. దీనివల్ల పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయి.



## రాజన్న సేవలో... తెలంగాణ బీసీ సంక్షేమ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి




వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి తన కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న స్వామివారి ఆశీస్సులతో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని, సమాజంలో బీసీలకు న్యాయం జరగడానికి మా సంఘం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు.ఈ దర్శన కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## కరాటేలో వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కా చెల్లెళ్లు

### వరల్డ్ రికార్డ్.. ఆపరేషన్ సిందూర్ కు అంకితం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కరాటేలో వరుసగా 6వ సారి వరల్డ్ రికార్డ్ సాధించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు అక్కా చెల్లెళ్లు ఇద్దరు గాంధీనగర్ ప్రాంతానికి చెందిన జి.అమృతరెడ్డి, జి. ఘణ సంతోషిణి రెడ్డి ఆక్కా చెల్లెళ్లు ఇద్దరు చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందుతూ




ఇప్పటికే అనేక ఆవార్డులు అందుకుని, రికార్డులు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కా చెల్లెళ్లు ఇద్దరు సెల్ఫ్ డిఫెన్స్ లో 9 నిమిషాల 36 సెకండ్లలో 121 టెక్నిక్స్ ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. 11 నిమిషాల్లో చేయాల్సిన టార్గెట్ ను కేవలం 9:36 నిమిషాల్లో రికార్డ్ ను పూర్తిచేసి అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి పాల్గొని రికార్డ్స్ సాధించిన అక్కా చెల్లెళ్లు ఇద్దరు అమృతరెడ్డి, ఘణ సంతోషిణి రెడ్డిలకు సర్టిఫికెట్స్, మోడల్స్ అందజేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించిన అక్కాచెల్లెళ్లు తమ విజయాన్ని ఆపరేషన్ సిందూర్కు అంకితం చేస్తున్నామని తెలిపారు. భారత సైన్యానికి, నరేంద్రమోదీ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, సమాచార హక్కు మాజీ కమీషనర్ ఖలీల్ ఉద్దీన్, డాక్టర్ కృష్ణారెడ్డి, అకాడమి డైరెక్టర్ డాక్టర్ జివిస్ గోపాల్ రెడ్డి తదితరులు అక్కా చెల్లెళ్లు ఇద్దరి అభినంధించారు.

## తల్లి కొడుకు ఇద్దరు మిస్సింగ్





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనితెలిపిన వివరాల ప్రకారం ఎల్లంపేట కు చెందిన తల్లి కొడుకులిద్దరూ మిస్సయ్యారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న ఎల్లంపేట కి చెందిన మన్నే స్వప్న (26) తన పెద్ద కొడుకు(6)తో కలిసి పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిందని ఎస్సై అశోక్ తెలిపారు. అయితే సాయంత్రం వరకు కూడా ఇంటికి రాలేదని పేర్కొన్నారు. అన్ని చోట్ల వెతికిన ఆచూకీ దొరకపోవడంతో ఆమె భర్త ఈనెల 20న మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. మన్నే స్వప్న, ఆమె కుమారుడి ఆచూకీ తెలిసినవారు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని లేదా 9490617160 కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అశోక్ కోరారు.

# తుమ్మల ఓకే “కోటితో రూట్”క్లియర్:ఛైర్మన్

**బోయిన్ పల్లి ఏఎంసీలో మౌళిక వసతుల కోసం ?**

**వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన కమిటీ.**

**యుద్ధప్రాతిపదికన “కోటి రూపాయలు”మంజూరు చేసిన తుమ్మల.**

**రైతులకు అండగా ఉండాలి,**

**అలాగే వీలైనంత త్వరగా మార్కెట్నీ సందర్శిస్తా:మంత్రి**

**త్వరలో మార్కెట్ రూపురేఖలు మారుతున్నాయా.?ఇక**

**రాబోయే రోజులు కలర్ ఫుల్లా**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో మంచి రోజులు రాబోతున్నాయా?గత ఆరేళ్లుగా మరుగు దొడ్లు, రెండు దశాబ్దాలుగా మంచి నీటి సరఫరా విషయంలో అవస్థలు పడుతున్నారు ట్రెడర్స్.ఇక అసలు విషయానికి వస్తే బోయిన్ పల్లి మార్కెట్ ని సగటున రోజుకు “ఇరవై ఐదు వేల”టన్నుల కూరగాయలు వివిధ రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి.అలాగే మార్కెట్ కి ప్రతి రోజూ ఇరవై వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు.వీరిలో ముఖ్యంగా దేశంలో ఉన్న తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చే భారీ వాహనాల డ్రైవర్లు సిబ్బంది బోయిన్ పల్లి మార్కెట్ కి సరుకుతో వస్తారు.వారు మరుగుదొడ్లను చూసి అసహ్యించు కుంటున్నారు. ఇక మరి కొందరు అయితే వయస్సు మీద పడిన వివిధ రకాల రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్న వారు “ఉచ్చల కుండి”కాడికి పోవాలంటే లబో దిబో అంటున్నారు.ఇలా ఖరీదు దారుల మనోవేదన అంత ఇంతా కాదయా! ఆశ్చర్య పోయే విషయం ఏమిటంటే మార్కెట్ ప్రహరీ గోడకు రంధ్రం ఉండడంతో ఆర్మీ ఇలాకాలో అలసిన ప్రాణానికి కాస్త ఊరట కలిగిస్తున్నారు.“ఆషా మాషీ కమిటీ కాదు,అందరి కోసం హం హైనా”అంటున్నారు నూతన కమిటీ.ఈ నేపథ్యంలో నిన్న ఆదివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి బోయిన్ పల్లి మార్కెట్లో తలెత్తిన మౌళిక సమస్యల పై చర్చించిన కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు వైస్ ఛైర్మన్ దేవేందర్.సానుకూలంగా స్పందించినమంత్రి బోయిన్ పల్లి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అందులో ఇన్ని సమస్యలా అంటూ ఆశ్చర్యపోయారు.కమిటి ఇచ్చిన మెమొరాండం పై సంతకం చేసి సంబంధింత అధికారులకు వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాల్సిందిగా సూచనలు చేశారు.అలాగే తుమ్మల మాట్లాడుతూ మనం “రైతు సేవకులం”వారికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.వీలైనంత త్వరలో బోయిన్ పల్లి మార్కెట్ ని సందర్శిస్తానన్నారు.అలాగేమార్కెట్లో మంచి నీటి కోరత పై ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మోండ మార్కెట్ నుంచి వీడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ గా రూపాంతరం చెందిన మార్కెట్ కి మంచి నీటి సరఫరా లేదన్నారు.అలాగే ఈ మధ్యనే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లని విషయం మంత్రికి




వివరించారు.నూతన (కనెక్షన్)మంచి నీటి సరఫరా కోసం సుమారు “55 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు బోర్డు అధికారులు చెబుతున్నారు, అలాగే మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు ప్రతి నెలా అక్షరాల”2500”రూపాయలు ఖర్చు అవుతున్నట్లు,మొత్తం మార్కెట్లో కమీషన్ ఏజెంట్లకు సగటున సంవత్సరానికి నీటి పై వచ్చే ఖర్చు లక్షల్లో ఉందన్నారు.వీరు గత ఇరవై సంవత్సరాలుగా సుమారు పది కోట్లకు పైగా వ్యచ్చించిన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయం పై తుమ్మల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి త్వరగా ఈ పని కూడా పూర్తి చేస్తాందాం అన్నారని కమిటీ పెద్దలు వెల్లడించారు. ఏదేమైనా బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సంబంధింత అధికారులను కలిసి లేఖలు అందజేస్తున్నారు.ఇది బాగానే ఉంది కానీ అమల్లోకి వస్తేనే “నా భూతో నా భవిష్యత్” ఎవ్వరూ చేయలేని పని ఈ కమిటీ చేసిందని చరిత్ర పూటాల్లో ఎక్కుతారు.ఇద్దరు ఇద్దరే: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీలో రెండు ఆణిముత్యాలు ఉన్నాయి. ఒకటెమో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు



శిష్యుడు. మరొకరు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే కిర్తీ శేషులు పీ.జనార్ధన్ రెడ్డి శిష్యుడు.ఒకరికి మించిన ఒకరు మంచి పట్టున్న వ్యక్తులు.సిఎం రేవంత్ రెడ్డి ఇద్దర్నీ వ్యక్తిగతంగా గుర్తు పట్టే వ్యక్తులు వీళ్ళు.గురువుల అండదండలతో చెయ్యి జిక్కి ఉంచుకుని నామినేటెడ్ పదవులకు న్యాయం చేస్తూ, వారి హయాంలో అద్భుతాలు సృష్టించాలని అహర్నిశలు శ్రమిస్తున్నారు.ఈ నేపథ్యంలో మొన్న కంటోన్మెంట్ సిఇవోని,నిన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి వినతిపత్రాలు అందజేశారు.మరో రెండు మాసాల్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా తీర్చిదిద్దాలని యోచనలో ఉన్నట్లు సమాచారం. మార్కెట్ కమిటీకి అసోసియేషన్ కార్యదర్శి అభినందనలు: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నాలుగు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన కమిటీ అభివృద్ధి పై కసరత్తు చేస్తూ సంబంధింత అధికారులను కలుస్తూ స్థానికంగా నెలకొన్న మౌళిక సదుపాయాల విషయంలో చర్చించడంతో పాటు సమస్యలు పారద్రోలే విధంగా ముందుకు పోతున్నందుకు సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి (ఆర్వీసి రాజు).

# ఘనంగా శ్రీ శ్రీ దేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**- గోవిందా గోవిందా అంటూ నామస్మరణతో భక్తులు**

**- అమ్మవారి ని దర్శించుకున్న భక్తులు**

**- అంగరంగ వైభావంగా జరిగిన కళ్యానోత్సవం**

**హాజరైన ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి**





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపాలిటి పరిధి లో విష్ణు శౌర్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ దేవి,భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వేంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి మెడలో మంగళ్యధారణ చేశారు.నమో వెంకటేశాయ, గోవిందా” అనే నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, జగత్ రక్షణ కోసం కళ్యాణాన్ని నిర్వహించే విష్ణు శౌర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్నూరుకాపుల అభివృద్ధికి మరో అడుగు..!

# కోకాపేటలో భవన నిర్మాణానికి స్థల పరిశీలన..!!

**- ఆత్మ భవన నిర్మాణం**

**కుల సమజాభివృద్ధిలో కీలకం**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్,**

**వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం హైదరాబాద్ శివారులోని కోకపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఆయనతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేష్,నార్సింగి మాజీ కౌన్సిలర్ గోపాల గణేష్ కుమార్, మాజీ గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బొమ్మ శ్రీరామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... “మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి నిధుల మంజూరుకు కృషి చేస్తాను. ఈ భవనం ద్వారా మున్నూరుకాపు కులానికి చెందిన పేద విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు,ఉద్యోగ అవకాశాల్లో పురోగతి సాధించేందుకు మద్దతు లభిస్తుంది.అదేవిధంగా సభలు, సమావేశాల నిర్వహణకు ఇది ఒక కేంద్రంగా ఉపయోగపడుతుంది,” అని అన్నారు.ఆత్మగౌరవ భవనం నిర్మాణం కుల సమాజాభివృద్ధిలో కీలకమైన భాగమని పేర్కొంటూ, నిర్మాణం వేగంగా పూర్తవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక పోషించింది

**- టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు. అదేవిధంగా అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే మా సంకల్పానికి "మెడికవర్" తోడ్పాటు

**- పద్మశాలి సంఘం మండల ప్రధానకార్యదర్శి :బిల్ల సత్యం**

**- మెడికవర్-పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గుండె జబ్బుల ఉచిత వైద్య పరీక్షలు**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో మెడికవర్ ఆసుపత్రి(కరీంనగర్),బోయినిపల్లి గ్రామ పద్మశాలి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డిఈకో వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.వైద్య పరీక్షలను డాక్టర్ లోకేష్ నేతృత్వంలో వైద్య బృందం నిర్వహించింది. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, "స్థానిక ప్రజలకు అధునాతన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తేవడమే కాకుండా 24/7 సేవలు కూడా అందిస్తున్నాం," అని తెలిపారు.అనంతరం పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి బిల్ల సత్యం మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న మా సంకల్పానికి మెడికవర్ ఆసుపత్రి తోడ్పాటుగా నిలవడం అభినందనీయమని,ఈ శిబిరం ద్వారా అనేక మంది ఆరోగ్యపరమైన అవగాహన పొందారని,ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సంఘం కట్టుబడి ఉంటుంది," అని సత్యం పేర్కొన్నారు.

ఈ కార్యక్ర మంలో బోయినిపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిల్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్, సంఘ సభ్యులు,ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సేవా కార్యక్రమం కోసం శ్రమించిన మెడికవర్ వైద్య బృందానికి,సిబ్బందికి మండల, గ్రామ పద్మశాలి సంఘం పక్షాన సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోదీ ప్రసంగం...!

## భాజపా పట్టణ నేతల్లో నింపిన ఉత్సాహం...!!

**- 122వ "మన్ కీ బాత్" కార్యక్రమంలో మోదీ ప్రసంగం విన్న పట్టణ భాజపా నాయకులు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన 122 వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా విన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్,రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ భాజపా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్,నాయకులు రేగుల శ్రీకాంత్,అన్నం నరసయ్య,బీజేపీ సీనియర్ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం ఏకమై పోరాడుతోందని,యువత తిరంగా యాత్రల్లో పాల్గొనడం శుభ సంకేతం"అని అన్నారు. దేశంలో స్వయం సహాయ సంఘాలు, సంప్రదాయ చేతివృత్తుల ప్రోత్సాహం గురించి వివరించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ సంగారెడ్డి మహిళలు ఈ రంగంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. అలాగే రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలందరూ ఉత్సాహంగా జరిపించి విజయవంతం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

# తుప్పుపట్టిన పిల్లర్లు నెరవేరని ఆశయం

**- కాంగ్రెస్ నేతలే చొరవ చూపాలి - సమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ భవన దుస్థితి**

**- ఆటహాసంగా ప్రారంభించారు - భావననిర్మాణాని మరిచారు**

**- ప్రభుత్వ మారిన ముందుకు సాగని భవన నిర్మాణ పనులు - ఇప్పటివరకు ఖర్చుపెట్టిన నిధులు నీళ్ల పాలు**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఎంతో అటహాసంగా ప్రారంభించారు.. హడావుడిగా భవన నిర్మాణ పనులను చేపట్టారు. పిల్లర్ల వరకు నిర్మించారు. నిధులు మంజూరు కావడం లేదు అంటూ గాలికి వదిలేశారు... అదేనండి సమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ దుస్థితి.

## 2022లో శంకుస్థాపన

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో సమీకృత శాఖాహార, మాంసాహార మార్కెట్ కోసం భవన నిర్మాణాన్ని నిర్మించాలని నిర్ణయించి 2022లో అప్పటి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. కూరగాయలు మాంసాహార విక్రయాలను ఒకే చోట విక్రయించాలన్న సదుద్దేశంతో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో రూ 2 కోట్ల నిధులతో ఈ భవన నిర్మాణాన్ని నిర్మించాలని నిర్ణయించారు. వెంటనే పనులను సైతం ప్రారంభించారు. దాదాపు పిల్లర్ల వరకు నిర్మాణం అయ్యాక నిధులు మంజూరు కాకపోవడంతో భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

## నెరవేరని ఆశయం..

రాష్ట్ర రాజధాని అయిన భాగ్యనగరంలో ని పలు ప్రాంతాలలో వారంలో ఒకరోజు సంత ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. రోడ్ల పైనే కూరగాయలు పెట్టి అమ్ముతుంటారు. దీనివల్ల ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో ఈ సమస్య పరిష్కారానికి కూరగాయలు, మాంసాహార విక్రయాలను ఒకే చోట విక్రయించాలన్న సంకల్పంతో సమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఆయా ప్రాంతాలలో సొంత భవనాలను నిర్మించి ఇవ్వాలని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి తోపాటు మేడ్చల్ మున్సిపల్ పరిధిలో సమీకృత మాంసాహార శాకాహార భవనాలను నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ రెండు భవనాలకు 6.5 కోట్ల నిధులను సైతం కేటాయించారు. ఈ రెండు భవనాలకు ఆర్భాటంగా శంకుస్థాపన సైతం చేశారు. అయితే పనులు ప్రారంభించినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఏ ఆశయంతో పనులు ప్రారంభించారో పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో ఆశయాలు నీరు కారిపోయాయి. అంతేకాకుండా ఈ భవనాల నిర్మాణం కోసం ఇప్పటివరకు ఖర్చుపెట్టిన నిధులు బూడిద లో పోసిన పన్నీర్ల అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

## తుప్పు పట్టి పోతున్న పిల్లర్లు

సమీకృత మాంసాహార శాకాహార మార్కెట్ భవనం కోసం నిర్మించిన పిల్లర్లు ప్రస్తుతం భవన నిర్మాణ పనుల ఆగిపోవడం వల్ల తుప్పు పట్టిపోతున్నాయి. వానకు తడిసి ఎండకు ఎండి దేనికి పనికి రాకుండా పోతున్నాయి. ఇంతవరకు వీటిపై ఖర్చుపెట్టిన నిధులు వృధా అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

## మేడ్చల్‌లో సైతం సేమ్ సీన్

మేడ్చల్ పట్టణంలో చేపట్టిన సమీకృత శాఖాహార మాంసాహార కమిటీ భవన నిర్మాణం సైతం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇక్కడ భవన నిర్మాణం కోసం మొదట్లో కిష్టాపూర్ పరిధిలోని స్థలం కేటాయించగా పలు కారణాలతో అక్కడి నుండి పట్టణంలోని రోడ్డు భవనాల శాఖకు చెందిన స్థలం కు మార్చారు. అక్కడ కూడా అప్పటి మంత్రి మల్లారెడ్డి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఇక్కడ పునాదుల వరకు నిర్మించగానే భారత రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నుండి నోటీసులు వచ్చాయి. ఈ స్థలం మాది అని ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దు అంటూ ఆ శాఖ నోటీసులు ఇవ్వడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

## కాంగ్రెస్ నేతలే చొరవ చూపాలి

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన సమీకృత శాకాహార మాంసాహార భవన నిర్మాణాలను పునరుద్ధరించడానికి కాంగ్రెస్ నేతలు చెరువు చూపాలని స్థానికులు కోరుతున్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో పిల్లర్ల వరకు పనులు పూర్తయినందున మిగతా పనుల కోసం నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదేవిధంగా మేడ్చల్ లో స్థల వివాదంతో ఆగిపోయిన భవన నిర్మాణాన్ని సైతం పూర్తి అయ్యేలా కాంగ్రెస్ నాయకులు చొరువ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు విజేతలుగా ఎదగడమే గురువులకు గొప్ప గౌరవం

**- ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ : బిల్ల ఆనందం**

**- కాలం గడిచినా!... జ్ఞాపకాలు చెదరవు...!!**

**- ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు**

**- జ్ఞాపకాల్లో మునిగిపోయిన ఆత్మీయ సమ్మేళనం**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** కాలం గడిచినా జ్ఞాపకాలు చెదరవు. మనసులో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే స్కూల్ రోజులు, ఆ క్షణాల మైమరచిపోయే మాధుర్యం, మళ్లీ ఒక్కసారి ప్రత్యక్షమయ్యే భాగ్యం కొద్దిమందికే లభిస్తుంది. అలాంటి అరుదైన సందర్భం బోయినిపల్లి మండల కేంద్రంలోని "ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్" పూర్వ విద్యార్థులకు దక్కింది. 2007%–%2008 విద్యా సంవత్సరానికి చెందిన 54 మంది పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల అనంతరం మే 25 న (ఆదివారం) తమ పాత బడికి వచ్చి ఆత్మీయంగా కలిసి,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం కేవలం పునఃసందర్శన మాత్రమే కాదు %–% ఒక జీవితం మార్గనిర్దేశం చేసిన గురువులకు కృతజ్ఞతలు తెలపడానికి, పాత జ్ఞాపకాలను పంచుకునే పండుగగా మారిందని అభిప్రాయ పడ్డారు.

## గురువులకు ఘన సన్మానం

పాఠశాల విద్యాబోధనలో తమకు ప్రేరణ ఇచ్చిన ఉపాధ్యాయులను విద్యార్థులు ప్రత్యేకంగా సన్మానించారు.ఆంగ్ల ఉపాధ్యాయులు యాద అంజయ్య,తెలుగు ఉపాధ్యాయులు బిల్ల చంద్రమౌళి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీపతి కృష్ణ హరి,జీవశాస్త్ర ఉపాధ్యాయులు దూస సంతోష్,ఉపాధ్యాయులు స్వర్గం రాం ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రేమాభిమానాలను చూరగొన్నారు.?

లిఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ బిల్ల ఆనందంలి ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ "విద్యార్థులు విజేతలుగా ఎదగడమే గురువులకు పెద్ద గౌరవం" అంటూ అభినందనలు తెలిపారు.

## జ్ఞాపకాల్లో మునిగిన మిత్రబృందం

పాత క్లాస్ రూమ్‌లను సందర్శిస్తూ, జ్ఞాపకాలతో నవ్వుకుంటూ, కొందరు భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. "ఈ మైదానంలోనే మొదటిగా క్రికెట్ ఆడాం... ఈ బెంచ్ మీదే పక్కవాళ్ల హోంవర్క్ కాపీ కొట్టాం%ౌ%" అంటూ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## వినోదంతో కళకళలాడిన వేడుక

విద్యార్థులు తమ జీవితాల్లో సాధించిన ప్రగతిని పంచుకుంటూ, సందడి చేశారు. గేమ్స్, పాటలతో, పాఠశాల డైరీల ప్రదర్శన, గ్రూప్ ఫొటోలు తీసుకోవడం %–% అన్నీ కలిపి ఒక పండగ వాతావరణాన్ని తలపించింది. లికార్యక్రమం ముగింపులోలి "ఈ బంధం అజరామరం%ౌ% ప్రతి ఐదేళ్లకు కలుద్దాం" అనే సంకల్పంతో మళ్లీ కలిసే అంగీకారంతో జ్ఞాపకాల పుటలను 2007–08 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మూసేసి, తమ తమ ఇళ్లకు బయల్దేరారు.

# మంథని నియోజకవర్గం. బి సి మేలు కోలుపు రథ యాత్ర

**- ఓట్లు మావి - సీట్లు మీవా మంథని గడ్డపై బీసీల జెండా ఎగురవేస్తాం**

**- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి**



**మంథని ( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఆదివారం కన్నాల, రాణపూర్, కమాన్ పూర్, సెంటినరీ కాలని, ముత్తారం, కొయ్యూరు లలో జరిగింది. జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల జెండా ఎగురవేసి బీసీల రాజ్యాన్ని సాధిస్తామని అన్నారు, ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదని మంథని గడ్డపై బీసీల జెండా ఎగురవేఇస్తామని అన్నారు. ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర నాయకులు తగరం శంకర్‌లాల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, నాయకులు బీసీ నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు స్వాగతం పలుకగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, నాయకులు బండ నిఖిల్ వడ్డేపల్లి మనోహర్, గుమ్మూల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్, అశోక్ స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్ ఉంటే..

## హారర్ సినిమా చేసేదాన్ని కాదు..

### నెపోటిజంపై అదా శర్మ కామెంట్స్

బాలీవుడ్‌లో బంధుప్రీతి (నెపోటిజం)పై తరచుగా చర్చలు జరుగుతాయన్న విషయం తెలిసిందే. ఈ విషయంపై నటి అదా శర్మ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను సినిమా కుటుంబం నుండి వచ్చి ఉంటే.. తనను హారర్ సినిమాతో పరిచయం చేసేవారు కాదని ఆమె పేర్కొన్నారు. అదా శర్మ తన కెరీర్‌ను 2008లో విడుదలైన హారర్ సినిమా '1920' తో ప్రారంభించారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద విజయం సాధించినప్పటికీ, ఒక నటిగా మంచి గుర్తింపు లభించలేదు. దీనిపై అదా శర్మ మాట్లాడుతూ, "నేను సినిమా కుటుంబం నుండి వచ్చి ఉంటే, నన్ను పరిచయం చేయడానికి ఒక పర్ఫెక్ట్ రొమాంటిక్ సినిమా కోసం వేచి ఉండేవారు. నా కుటుంబం నన్ను హారర్ సినిమా చేయనిచ్చేది కాదు. ఎవరు తమ కెరీర్‌ను దెయ్యం పట్టినట్లు, నల్లటి పళ్లతో తెరపై కనిపిస్తూ ప్రారంభిస్తారు? ప్రముఖుల కుటుంబం నుండి వచ్చి ఉంటే, ఒక సాధారణ రొమాంటిక్ సినిమాతో నా కెరీర్ ప్రారంభమయ్యే అవకాశం ఉండేది. నేను '1920' తో ప్రారంభించాను, అందుకు నేను అదృష్టవంతురాలిని. నేను ఏదైనా కొత్తగా ప్రయత్నించినప్పుడల్లా ప్రేక్షకులు నన్ను అంగీకరించారు, బహుశా అందుకే సినీ నిర్మాతలు కూడా నన్ను విభిన్న పాత్రలలో నటించడానికి ధైర్యం చేస్తున్నారు" అని అన్నారు. అదా శర్మ 'కమాండో' ఫ్రాంచైజీలో యాక్షన్ పాత్రలతో ఆకట్టుకోవడమే కాకుండా, 'ది కేరళ స్టోరీ' చిత్రంలో కూడా నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు.

ఈ విషయంపై అదా శర్మ మాట్లాడుతూ, 'ది కేరళ స్టోరీ' చూసినప్పుడు, 'ఓహ్, ఆమె యాక్షన్ చేయగలదు, ఆమె ఎందుకు టెర్రరిస్ట్‌లను కొట్టడం లేదు?' అని ప్రజలు అనలేదు. 'సన్‌ఫ్లవర్ సీజన్ 2' లో బార్ డ్యాన్సర్ రోసీగా, 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' లో ఐపీఎస్ అధికారిగా కూడా ప్రజలు నన్ను మెచ్చుకున్నారు. నా కెరీర్ ఈ విధంగా విభిన్నంగా సాగినందుకు నేను చాలా అదృష్టవంతురాలిని" అని తెలిపారు. అదా శర్మ తన కెరీర్‌లో విభిన్నమైన, సవాలుతో కూడిన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం అదా శర్మ తన రాబోయే ప్రాజెక్ట్‌లో ఒక దేవత పాత్రలో కనిపించనున్నారు.

# 'థగ్ లైఫ్' ఈవెంట్..

## – 'విణ్వెళి నాయగ' పర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన శృతి హాసన్



లోకనాయకుడు కమల్ హాసన్ ప్రధాన పాత్రలో మణిరత్నం దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ మే 24న (శనివారం) అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ఆస్కార్ విజేత, సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ తన బృందంతో కలిసి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. చెన్నైలోని సాయిరాం కళాశాలలో ఈ భారీ వేడుకను నిర్వహించారు. అయితే ఈ వేడుకలో కథానాయిక శృతి హాసన్ తన అద్భుతమైన గాత్రంతో థగ్‌లైఫ్‌లోని 'విణ్వెళి నాయగ' (%ఎఱఅఙవశ్రీఱ చీఱyaస్త్రa%) పాటను పాడగా.. ఈ ప్రదర్శనతో వేదికను దద్దరిల్లేలా చేసింది. ఆమె పర్ఫార్మెన్స్ అభిమానులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఆమె పర్ఫార్మెన్స్‌కు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి, అభిమానులు ఆమెను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. జూన్ 5న విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.



# నటి ప్రీతి జింతా మంచి మనసు.. ఇండియన్ ఆర్మీకి భారీ విరాళం

బాలీవుడ్ నటి ప్రీతి జింతా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు హిందీతో పాటు తెలుగులోను నటించి అలరించింది. పలువురు సీనియర్ హీరోలతో కలిసి సందడి చేసింది. ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించిన ఈ భామ ఇప్పుడు బిజినెస్‌లతో బిజీ అయింది. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింతా ఐపీఎల్‌లో హుషారుగా ఉంటుంది. తన జట్టు మ్యాచులు ఉంటే చాలు.. మైదానంలో ఆమె వాలిపోతుంది. విజయాలు, పరాభవాలకు అతీతంగా జట్టు ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తూ తెగ సందడి చేస్తుంటుంది. పంజాబ్ టీమ్ ఫ్యాన్స్ మాత్రమే కాదు ఇతర టీమ్ ఫ్యాన్స్ కూడా ప్రీతిని ఎంతో ఇష్టపడుతుంటారు. ప్రీతి జింతా సైనిక కుటుంబాల పట్ల తన బాధ్యతను చాటుకొని అందరి మనసులు గెలుచుకుంది.ప్రీతి సౌత్ వెస్ట్రన్ కమాండ్‌లోని ఆర్మీ వైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి రూ. 1.10 కోట్లు విరాళంగా ప్రకటిం చారు. ఈ విరాళాన్ని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అందజేశారు. జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సౌత్ వెస్ట్రన్ కమాండ్ ఆర్మీ కమాండర్, ప్రాంతీయ అధ్యక్షుడు శప్తా శక్తి, ఆర్మీ కుటుంబాలు హాజరైన సందర్భంగా ఈ విరాళం అందజేయడం జరిగింది. వీర నారీమణుల సాధికారితకు, వారి పిల్లల చదువు కోసం ఈ మొత్తాన్ని వెచ్చించను న్నారట. సైనికుల త్యాగాలకి మనం వెలకట్టలేము. వారి కుటుంబాలకి మనం అండగా ఉందామని పిలుపునిచ్చింది ప్రీతి. మన సాయుధ దళాల ధైర్యవంతులైన కుటుంబాలకు ఎంతో కొంత సాయం చేయడం మనం గౌరవంగా భావించాలి. అది మన బాధ్యత కూడా. మన సైనికులు చేసిన త్యాగాలను తిరిగి చెల్లించలేం.

కానీ వారి కుటుంబాలకు మద్దతుగా నిలిచి, వారు ముందుకు సాగేందుకు అండగా ఉండవచ్చు అని ప్రీతి జింతా చెప్పుకొచ్చారు. ప్రీతి మంచి మనసుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తుంది. ఇక ప్రీతి ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా సమావేశం నిర్వహిచారంటూ మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై పిటిషన్ వేసింది ప్రీతి జింటా. కంపెనీ చట్టం 2013 ప్రకారం ఎలాంటి రూల్స్ పాటించకుండానే ఈ మీటింగ్ పెట్టారని తన పిటిషన్‌లో ఆమె పేర్కొంది.

## ఏంటి అలియా భట్ మరో పండంటి బిడ్డకు

# జన్మనివ్వబోతుందా..



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ రీసెంట్‌గా కేన్స్‌లో సందడి చేసింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిలిం ఫెస్టివల్ మే 13 నుండి 24 వరకు జరగగా, చివరి క్షణాలలో వచ్చి అలియా అలరించింది. కేన్స్‌కి వెళ్లక ముందే తన స్టన్నింగ్ లుక్‌కి సంబంధించిన కొన్ని ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'హలో కేన్స్' అనే క్యాప్షన్‌తో అభిమానులతో పంచుకున్న ఈ ఫొటోల్లో కొంటె చూపుల్తో కాల్చేలా అలియా లుక్స్ ఉన్నాయి. అయితే కేన్స్‌లో డిఫరెంట్ డ్రెస్సులలో అలియా భట్ ఫొటో షూట్ చేస్తున్న సమయంలో అభిమానులు ఓ విషయాన్ని గమనించారు. ఆమెకి సంబంధించిన వీడియోలో అలియా కడుపు కొద్దిగా ముందుకు వచ్చినట్టు గుర్తించారు.

దాంతో అలియా భట్ మళ్లీ గర్భం ధరించిందని, త్వరలోనే పండంటి బిడ్డకు జన్మనివ్వబోతుందనే వార్తలు నెట్టింట షికారు చేస్తున్నాయి. అయితే దీనిని కొందరు కొట్టి పడేస్తున్నారు. అలాంటిదేమి లేదని అంటున్నారు.అలియా భట్ 2022 నవంబర్‌లో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆ బిడ్డకు రెండున్నరేళ్లు కాగా, ఇప్పుడు అలియా మళ్లీ తల్లి కాబోతుందనే కొత్త ప్రచారం ఊపందుకోవడం గమనర్హం. అలియా భట్ పెళ్లికి ముందే ఆమె గర్భం ధరించిందని అప్పట్లో రూమర్లు వచ్చాయి. అయితే ఆ బిడ్డ ఏడు నెలలకే పుట్టిందని కుటుంబ సభ్యులు క్లారిటీ ఇవ్వడంతో వాటికి చెక్ పడింది. అలియా భట్ ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉంది.

ఆమె చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి.అలియా భట్ ముందుగానే కేన్స్ వెళ్లాల్సి ఉన్నా ఇండియా పాక్ యుద్ధం నేపథ్యంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుంది. శనివారం కేన్స్‌లో సందడి చేసింది. అలియా సింపుల్ ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన ఫ్లోరల్ గౌన్ ధరించి నాజూగ్గా కనిపించారు. ఆ తర్వాత చీరలో మెరిసింది. ఈ చీరలో ఓపెన్ హెయిర్ స్టైల్ తో అలియా చాలా క్యూట్ గా కనిపించింది. కేన్స్ క్లోజింగ్ ఫెస్టివల్ లో ఆలియా భారతీయ సంప్రదాయ చీరకట్టుతో కనిపించడం విశేషం. ఇక గూచీకి ఆలియా బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న సంగతి తెలిసిందే. కాగా, అలియా భట్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులని కూడా పలకరించిన విషయం తెలిసిందే.

## బలగం నటుడు

# జీవీ బాబు కన్నుమూత..

### – సంతాపం తెలిపిన వేణు



ప్రముఖ కమెడీయన్ వేణు తెరకెక్కించిన బలగం సినిమాలో కీలక పాత్ర పోషించి అలరించిన జీవీ బాబు అనారోగ్యంతో కన్నుమూసారు. బలగం చిత్రంలో హీరో ప్రియదర్శి చిన్న తాత అంజన్న పాత్రలో నటించి అలరించారు గత కొంత కాలం నుంచి జీవీ బాబు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. జీవీ బాబు మృతి పట్ల డైరెక్టర్ వేణు సంతాపం వ్యక్తం చేస్తూ.. బాబు మొత్తం జీవితం నాటకరంగంలోనే గడిపారు. ఆయనను బలగం సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేసే భాగ్యం తనకు దక్కిందని వేణు అన్నారు. బాబు మృతి గురించి తెలుసుకున్న సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు జీవీ బాబు కిడ్నీలు దెబ్బ తినడం, గొంతుకు ఇన్ ఫెక్షన్ సోకడంతో గత కొద్ది రోజులుగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే నోట మాట కూడా రాకపోవడంతో తన బాధను కూడా చెప్పలేకపోయాడు. చాలా రోజులుగా ఆయనకు డయాలసిస్ చేస్తున్నారు. అయితే ఆసుపత్రి బిల్లు చెల్లించలేక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న సమయంలో వారి ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న బలగం దర్శకుడు వేణు, ప్రియ దర్శి తదితరులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేశారు. జీవీ బాబు ఆస్పత్రి బిల్లులు ఎక్కువ కావడం, కనీసం మందులు కూడా కొనలేని స్థితిలో కుటుంబ సభ్యులు ఉండగా, వారు తమకు సహాయం చేయాలని, ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు. రెండేళ్ల క్రితం విడుదలైన 'బలగం' సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కాగా, ఇందులో ప్రియదర్శికి చిన్నతాత అంజన్నగా అద్భుతంగా నటించారు జీవీ బాబు. కథని ముందుకు తీసుకోవడంలో ఆయనదే కీలక పాత్ర. మన పల్లె టూర్లలో తాతలు ఎలా ఉంటారో అచ్చం అలాగే ఎంతో సహజంగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు జీవీ బాబు. కొద్ది రోజుల క్రితం బలగం సినిమా నటుడు మొగిలయ్య కూడా అనారోగ్యంతో కన్నుమూసారు.

## విత్తనాల కొనుగోలు విషయంలో
# రైతులు అప్రమత్తంగా ఉండాలి

- గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీ. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేసినారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి %ఢ% ఇతర జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.

## నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే సునిత లక్ష్మ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెలమకన్నె సంతోష ఎల్లేశం యొక్క కుమార్తెలు స్నేహర్ద, సింధుజ నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి నిర్వహించారు మెదక్ చర్చి ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు . బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, రంగంపేట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ అరిగే రమేష్ రజిని, పైతర గ్రామ మాజీ సర్పంచ్ మురళి, తదితరులు పాల్గొన్నారు .

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన సత్రానికి రూ.1 లక్ష విరాళం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్యాన్నదాన సత్రానికి రూ.1 లక్ష విరాళాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా,ముస్తాబాద్ మండలం, రాజక్కపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రాజిరెడ్డి-సరిత దంపతులు ఆదివారం అందజేశారు. ఈ మేరకు వారు దేవస్థానం ఏఈఓ శ్రవణ్ కుమార్‌కు రూ.1లక్ష విలువ గల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రాజన్న మా కుటుంబానికి ఇలవేల్పు,ప్రతి ఏటా స్వామివారి దర్శనానికి తప్పకుండా వస్తుంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉమ మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో సినీ దర్శక నిర్మాత నరేష్ వర్మ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం తెలుగు సినీ దర్శకులు,నిర్మాత ముద్దం నరేష్ వర్మ తన కుటుంబ సమేతంగా దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేద పండితులు వేదోక్త ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ వర్మ మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.బైరాన్ పల్లి,మర్రిచెట్టుకింద మనోళ్లు అనే సినిమాలు రూపొందించినట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సుల కోసం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నట్లు వెల్లడించారు.

## ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో
# సీనియర్ మేట్లను నియమించాలి

- సీనియర్ మేట్ల సర్వీసును ప్రభుత్వం గుర్తించాలి - ప్రత్యేక అలవెన్స్ కింద నెలకు 10000 రూపాయలు ఇవ్వాలి
- ప్రసాద్ గ్రామీణ ఉపాధి హామీ మెట్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ మెట్ల సర్వీసును ప్రభుత్వం గుర్తించి ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో వారిని నియమించాలని అప్పటివరకు ప్రత్యేక అలవెన్స్ కింద నెలకు పదివేల రూపాయలు వేతనం చెల్లించాలని గ్రామీణ ఉపాధి హామీ ట్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మెదక్ జిల్లా కేంద్రంలో సీనియర్ మేట్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనిని గ్రామాలలో విజయవంతంగా అమలు చేసే దానిలో సీనియర్ మెట్లు పాత్ర కీలకమైనదిగా ఉన్నది ఫీల్డ్ అసిస్టెంట్ కంటే ఎక్కువ పనిని చేస్తున్నారు గ్రామాలలో వర్క్ ఆర్డర్ కాపీని తీసుకొచ్చి ఉపాధి కూలీలకు అందజేయడం పని ప్రదేశంలో పనిని మార్కింగ్ చేయడం కూలీలను కని ప్రదేశానికి తీసుకురావడం వచ్చిన వారికి మస్టర్ వేయడం పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేయడం ఎండిఓ ఆఫీసులో సిస్టంలో టెక్నికల్ ప్రాబ్లమ్స్ వస్తే సరిచేసి కూలీల జాబ్ కార్డును వేతనాలను ఇప్పించడం పని ప్రదేశంలో కూలీలకు దెబ్బలు తగిలితే లేదా వడదెబ్బ తగిలితే మందులు ఇప్పించి వైద్యం చేపించడం పై నుండి అధికారులు పని ప్రదేశాలను సందర్శన చేస్తే దగ్గరుండి రికార్డులను చూపించడం వంటి అనేక పనులను చేస్తున్నారు ఇన్ని పనులు చేస్తున్న సీనియర్ మేట్లకు ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి ఆర్థిక సాయం అందడం లేదు ఎండిఓ ఆఫీసులో ప్రత్యేక మీటింగ్లు అంటే సొంత చార్జీలతోని వెళ్లి వస్తున్నారు పనిచేసే కూలీలు వేర్వేరు ప్రాంతాలలో ఉంటే వారి దగ్గరికి వెళ్లి ప్రత్యేకంగా మాస్టర్ వేయడం పని మర్కింగ్ వేయడం వంటివి చేసి వస్తున్నారు దీనికోసం రాను పోను చార్జీలు ఇద్దరు ఖర్చులను కూడా వ్యక్తిగతంగా సీనియర్ మేట్స్ భరిస్తున్నారు అయినా ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహకారం కూడా ప్రభుత్వం అందించడం లేదు కొన్నిసార్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నాగాని మొత్తం పనులను సీనియర్ మెట్ల ద్వారానే చేపిస్తున్నారు జిల్లా కలెక్టర్ తక్షణం వీటిని పరిశీలన చేసి కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో సీనియర్ మేట్లుగా ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం కొన్ని చోట్ల అనారోగ్య కారణాలవల్ల చనిపోయిన వారు పనిలో లేనటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి ఆ కాళీ ప్లేస్ లలో సీనియర్ మేట్లుగా ఉన్న వారిని ప్రమోట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అనేక గ్రామాలలో జాబ్ కార్డులలో ఉన్న 100 రోజులు పనులు పూర్తి కావడం వలన చాలామంది సీనియర్ మెట్లు హరితహారం మొక్కలు కాపాడే వాచెస్ ప్రభుత్వం పనిని నమ్ముకుని ఫ్రీగా వాళ్ల సేవలను అందిస్తున్నారు ఇలాంటి వారికి పని కొనసాగాలంటే కుటుంబానికి ఒక జాబ్ కార్డు సిస్టన్ని ఎత్తివేసి మనిషికి ఒక జాబ్ కార్డును ఇచ్చి 200 రోజులు పనిని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం పట్టణ ప్రాంతాలలో కలిసిన గ్రామాలన్నీటికి ప్రత్యేక ఉపాధి పనిని పెట్టాలని కోరుతున్నాంఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె మల్లేష్ తో పాటు సీనియర్ మెట్ల నాయకులు మల్లేశం సురేష్ నితిన్ రాజేందర్ నరేష్ లావణ్య లక్ష్మి లహరి స్వామి పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనే నాధుడే లేడు

- అకాల వర్షాలతో మొలకెత్తిన వారి ధాన్యాన్ని చూస్తూ రైతు నిరాశ చెందుతుందుతున్నాడు




**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఆదివారం సి పి ఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రెస్ మీట్ నిర్వహించారు.న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు నత్తనడకన కొనుగోలు కేంద్రాలు నడిపించి గొప్పలు చెప్పుకుందాం అనుకున్నా వారికి సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దయి మొలకలు వస్తున్నాయి ఇప్పటికైనా వెంటనే వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతంగానికి అండగా నిలవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరారు. ధర్పల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రెస్ మీట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతుల రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేకపోయారని రాష్ట్రంలో ఉద్యోగలనీ కూడా భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలో ఉన్న ప్రకృతి సంపదలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఒప్పందం చేసుకొని కాగార్ ఆపరేషన్ పేరుతో ఆదివాసులను మావోయిస్టులను అతి దారుణంగా చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారాన్ని అధిష్టించిన నరేంద్ర మోడీ అమీత్ శాలు చట్టాన్ని తుంగలో తొక్కి కక్ష సాధింపులు చర్యలు చేస్తూ వెంటాడి వేటాడి చంపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు కేశవరావుని హత్య చేసినంత మాత్రాన ప్రతిఘటన ఉద్యమాలు ఆగిపోవు అని ఆయన అన్నారు. దేశంలో వర్గ సమస్య పరిష్కరించకుండా భూమి నిరుద్యోగం ఆకలి అసమానతలు నిర్ణయించకుండా మార్క్సిజం లేని ఆలోచనతో పనిచేస్తున్న వారిని నిర్మూలించడం సాధ్యం కాదని చరిత్ర తెలిపిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని అటవీ సంపదను ప్రజలకు చెందినట్లుగా విధానాల రూపొందించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయన డిమాండ్ చేశారు మోడీ ఎన్నికల వాగ్దానలను అమలు చేయాలని రైతు వ్యతిరేక 3 నల్లచట్టల ను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్కు, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి పోసిటివ్ ఏ కె ఎం ఎస్ నాయకులు గులాబ్ హుస్సేన్ గిట్ల ఎల్లన్న నరస గౌడ్ పివైఎస్ నాయకులు మలుపు సంజీవ్ మొహమ్మద్ ఐ ఎఫ్ టి యు నాయకులు సొప్పరి గంగాధర్ మణెమ్మ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ పే స్కేల్ అమలు చేయాలి

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- పారిశుధ్య కార్మికుల సమస్యలపై వేములవాడ దేవస్థానం ఈఓకు వినతిపత్రం అందజేత
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ కార్మికులను ఒక సెక్షన్‌కు కేటాయిస్తే, అదే సెక్షన్‌లో విధులు నిర్వర్తించేలా చూడాలని కోరారు. ఇతర సెక్షన్ల బాధ్యతలు అప్పగించడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. భక్తుల రద్దీ రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో అదనపు సిబ్బంది నియామకం అవసరమని తెలిపారు.ఏఅలాగే, దేవస్థానంలో 8 గంటల పనివిధానం అమలు కావడం లేదని, ప్రస్తుతం రెండు షిఫ్టుల్లో మాత్రమే పని జరుగుతుండటంతో, అదనంగా పనిచేసే కార్మికులకు అదనపు వేతనం చెల్లించాలన్నారు. కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, నేషనల్ పే స్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా, కార్మికులకు ఈఎస్సై,పీఎఫ్ సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రమాద భీమాగా రూ.10 లక్షలు అందించాలన్నారు. దేవస్థానమే కార్మికులకు ఐడి కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వద్లూరి కేతవ్వ, తాళ్లపెల్లి లచ్చవ్వ, ఆరెల్లి దేవవ్వ, కడకుంట మల్లేశ్వరి, గంగాధర వరవ్వ, శంకర్, పెంట్ సరోజన, సముద్రాల భాగ్యలక్ష్మి, సింగారం అరుణ, పెంట్ లక్ష్మి, విజయ,ఎదురుగట్ల లచ్చవ్వ, గుడిసె రాజమణి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనకు మంచి స్పందన లభించింది. పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు చేరుకొని ముందుగా సరస్వతి పూజ, జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి జ్ఞాపకాలను గుర్తు వేసుకున్నారు. 18 సంవత్సరాల విరామం తర్వాత ఒక్క చోట చేరిన ఆ మధుర క్షణాలు ఉద్వేగభరితంగా మారాయి. ఒకరునొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోద్వేగానికి లోనయ్యారు. తమ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. పదో తరగతి పాసై 18 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారు తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ఐనందుకు విద్యార్థులఅందరూ సంతోషంగా ఉందని తెలిపారు.

# నోటీసులు ఇచ్చేది లేదు చర్యలు తీసుకునేది లేదు

**- నోటీసులు ఇవ్వకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు**

**- సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు**

**- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగలోనే అక్రమ నిర్మాణాలా.?**



తార్నాక (ప్రశ్న న్యూస్) తార్నాక డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది అధికారులు సిబ్బంది ఏకమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. దానితో జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయం అధికారుల జేబుల్లోకి వెళ్తుందని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. అసలే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి లాభం చేకూర్చే పనులు చేయాలి కానీ ప్రభుత్వం నుండి లక్షలలో జీతాలు తీసుకొని అక్రమాలు చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నారు. ఇక ప్రభుత్వానికి నష్టం రాకుండా లాభం వస్తుందా మరి మొదటి తారీకు నాడే జీతాలు రావాలని డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఒక్కసారి ఆలోచించాలి అవినీతి అధికారులు ప్రభుత్వానికి ఎంత నష్టం చేస్తున్నారో. ఇక తార్నాక డివిజన్ పరిధిలోని అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి కొన్ని కోర్టు స్టే పేర్లతో కాలయాపన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సికింద్రాబాద్ సర్కిల్ ఇన్చార్జ్ ఏసిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. డిప్యూటీ కమిషనర్ నోడల్ అధికారి కాబట్టి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి పూర్తి అధికారాలు ఉన్న ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. తార్నాక డివిజన్ లోని షిరిడి సాయి నగర్ నందు పక్కింటి నెంబర్ 12%-13-%829/66, అక్రమ నిర్మాణం. తార్నాకలోని స్ట్రీట్ నెంబర్ 11 నందు ఇంటి నెంబర్ 12%-13-%827 లో అక్రమ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదంటే పరిస్థితి ఎంత లంచాలమయం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. జి ప్లస్ టు అనుమతులు తీసుకొని ఏకంగా మూడు అంతస్తులు ఆ పైన పెంట్ హౌస్ నిర్మాణం చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వలేకపోవడం వెనక ఎన్ని లక్షల లంచాలు తిన్నారో జిహెచ్ఎంసి కమిషనర్ కె తెలియాలి. ఇలా అక్రమ నిర్మాణాల వద్ద అధికారులు నోటీసులు కూడా ఇవ్వకుండా అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ పోతే పరిస్థితి ఎంత అధ్వానంగా మారుతుందో ఉన్నత అధికారులకే తెలియాలి. అక్రమ నిర్మాణాల పైన ఉన్నత అధికారుల లక్ష్యం చాలా ఉందని దానితో అవినీతి రాజ్యమేలుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సికింద్రాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ రవికిరణ్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## మిల్లా మ్యాగీకి చేదు అనుభవంపై

# చింతిస్తున్నాం

**- ఆరోపణలపై విచారణ చేపట్టాలి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్ నిర్వహణతో మన బ్రాండ్ ప్రపంచ వ్యాప్తంగా మార్మోగబోతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ ఇంగ్లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ మిల్లా మ్యాగీ తనను వేశ్యలా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. మిస్ వరల్డ్ లాంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లో పాల్గొనేందుకు వచ్చినా, మధ్యలోనే వైదొలిగి ఇంగ్లాండ్‌కు తిరిగి వెళ్లిపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. మిల్లా మ్యాగీ చేసిన సంచలన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ వేదికలపై మహిళల పట్ల వివక్షాపూరిత ఆలోచనలు ఉన్న వారిని, వ్యవస్థను ఎదిరించడానికి చాలా ధైర్యం కావాలన్నారు కేటీఆర్. ఈ విషయంలో ఇంగ్లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ మిల్లా మ్యాగీ ఓ బలమైన మహిళగా నిలిచారు. మా తెలంగాణ రాష్ట్రంలో మీరు చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేం చింతిస్తున్నాం అన్నారు. వాస్తవానికి తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నాయి. మా రాష్ట్రంలో మహిళలను పూజిస్తాం, గౌరవిస్తాం, వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాం. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి ధీర వనితలు పుట్టింది మా తెలంగాణ మట్టిలోనే. దురదృష్టవశాత్తూ మీరు (మిల్లా మ్యాగీ) ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేది కాదు. మీరు ఈ బాధ నుంచి త్వరగా రికవర్ కావాలని కోరుకుంటున్నాం. ఏ ఒక్క మహిళ, ఆడపిల్ల గానీ ఇలాంటి భయానక అనుభవాలను ఎదుర్కోకూడదని ఒక అమ్మాయి తండ్రిగా నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బాధితురాలిని విమర్శించడం, ఆమెను తప్పుగా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అదే సమయంలో తెలంగాణలో తనకు జరిగిన చేదు అనుభవంపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ చేసిన పోస్ట్ హాట్ టాపిక్ అవుతోంది.

### అందాల పోటీలు మంచివి కావు, వారిని కించపరచడమే..

తెలంగాణ ప్రభుత్వం పట్ల అందాల పోటీలో పాల్గొనేందుకు వచ్చి తిరిగి స్వదేశానికి వెళ్లిపోయిన మిస్ ఇంగ్లండ్ చేసిన సంచలన ఆరోపణలపై సీపీఐ నారాయణ స్పందించారు. వాస్తవానికి అందాల పోటీలు మంచివి కావు, ఆడవారిని కించపరిచే విధంగా ఈ పోటీలు ఉంటాయని చెప్పినందుకు కొందరు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నేను ఎందుకు అలా మాట్లాడనో ఇప్పుడైనా అర్థమైందా అని సీపీఐ నారాయణ ప్రశ్నించారు.

## వర్షాలతో తడిసిన ధాన్యం

# అష్ట కష్టాలు పడుతున్న రైతులు

- **చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **ప్రభుత్వ పెద్దల మాటలకి అధికారుల చేష్టలకి అస్సలు పొంతన లేదు**
- **తినే అంత తిని ఏగజిమ్ముతున్న అడవిపందులు**





**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి ఊపిరి పీల్చుకున్నాం అని అనుకునే లోపు పిడుగులు పడుతూ, ఉరుములు ఉరుముతూ, మెరుపులు మెరుస్తూ అన్నదాత ఆశల మీద ధాన్యపు రాశుల మీద బోరునా జడివాన కురిస్తే, కళ్ళలో తిరుగుతున్న కన్నీళ్ళతో టర్ఫిన్లను, పరదలను పట్టుకొని అలిపే లేకుండా శ్రమిస్తున్న ఆ రైతన్నల రెక్కల కష్టం వరదల్లో కొట్టుకుపోతుంటే, కళ్ళల్లో నీళ్లు కూడా ఆ వరదల్లో కలిసి పోతుంటే, రైతన్న దేహం చెమటతో తడుస్తుంది. అందరి ఆకలి తీర్చే రైతన్న ఆకలిని మరిచి కష్టపడుతుంటే, కనికరించి ఆదుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉంటే రైతన్న జీవితాల్లో కారు మబ్బులు కమ్ముకోవా. పాలకుల తీరు అధికారుల అలసత్వంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం అతలాకుతలం అవుతుంది.

### అకాల వర్షాలకు తడిసిన ధాన్యం

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దుర్గం విజయబాబు, దుండిగల శంకరయ్య, మామిండ్ల అంజయ్య, మరికొంతమంది రైతుల ధాన్యం అకాల వర్షాలకు తడిసి మొలక వచ్చింది. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సరిగా స్పందించకపోవడం, ఏపీఎంలు తమ పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించడంలో అలసత్వం వహించడం వల్ల కొనుగోలులో జాప్యం జరిగిందని రైతులు ఆరోపించారు. లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు దాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతలు విధించడం వల్ల కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులను తీవ్రంగా నష్టపరిచిన వారి పట్ల ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

### చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు



ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

### రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.
లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

### రైతులు ఆందోళన చెందవద్దు..

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

### తినే అంత తిని ఏగజిమ్ముతున్న అడవిపందులు

వరి కోసి వడ్లను కొనుగోలు కేంద్రానికి తరలించడంతో నిర్వాహకుల అలసత్వం కారణంగా నెలలు గడిచిన వడ్లను తరలించుకుని పోకపోవడంతో, వర్షం కురిసి మొలక రావడంతో వాసనకు, వడ్ల రాశుల మీద కప్పిన టార్ఫిన్లు, పరదాలను ధ్వంసం చేసి, తినే అంత తిని ఏగజిమ్ముతున్న అడవిపందులు. అడవి పందులు చేతికందిన పంటలను పాడు చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలను ధ్వంసం చేశాయని, అడవి పందుల బెడద నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. వాటిని పొలంలోకి రాకుండా అడ్డుకునేందుకు యత్నించడంతో దాడి చేసేందుకు వస్తున్నాయి. అటవీ శాఖ అధికారులే అడవిపందుల నుంచి రక్షణ కల్పించాలి. వాటిని చంపితే కేసులు పెట్టే అధికారులు ఏం చేస్తారో సమాధానం చెప్పాలి.

# హైడ్రాకు రూ.25 కోట్ల నిధులు

**- అక్రమ నిర్మాణాల తొలగింపునకు కఠిన చర్యలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో స్థిరాస్తి అభివృద్ధిని నియంత్రించే కీలక సంస్థ అయిన హైడ్రా లేఅవుట్లలోని పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పునరుద్ఘాటించింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో జరిగిన ఒక సదస్సులో ఈ విషయంపై విస్తృత చర్చ జరిగింది. ఇదే రోజు ప్రభుత్వం హైడ్రాకు రూ. 25 కోట్ల నిధులను విడుదల చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. జిల్లా ట్రెజరీ అధికారి హైదరాబాద్ జిల్లాకు చెందిన పీడీ ఖాతా నుంచి ఆ నిధులను హైడ్రాకు బదిలీ చేయాలని ఆదేశించారు. ఈ నిధులు హైడ్రా కార్యకలాపాలకు, ముఖ్యంగా లేఅవుట్ల సంరక్షణకు, ఆక్రమణల తొలగింపునకు బలం చేకూరుస్తాయి. ఇటీవలి ఆక్రమణల తొలగింపులో ఎదురైన అంశాలను కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరించారు. హైడ్రా చర్యలతో ఇంటి స్థల పరిరక్షణపై ప్రజలకు భరోసా వస్తోందని, సుస్థిరమైన స్థిరాస్తి వ్యాపారం వృద్ధి జరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. హైడ్రా కార్యాలయంలో జరిగిన ఈ సదస్సులో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలకు చెందిన నిపుణులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లేఅవుట్ల సమగ్ర నిర్వహణ, భవిష్యత్తు సవాళ్లు, ఆక్రమణల నివారణ వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా లేఅవుట్‌లోని 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినట్లయితే ఆ లేఅవుట్లను గుర్తించాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింది. ఒకవేళ వాటిలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే, అప్పటికే ప్లాట్లు కొన్నవారి అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే, ప్రతి లేఅవుట్‌లోనూ 10 శాతం స్థలం పార్కులు, ఇతర ప్రజావసరాలకు కేటాయించాలని పునరుద్ఘాటించారు. పంచాయతీ, మున్సిపాలిటీ, డీటీసీపీ, హెచ్ఎండీఏ ఏ స్థాయిలో అనుమతులు పొందిన లేఅవుట్ అయినా, అందులోని పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలపై ప్రభుత్వానికి హక్కులు ఉంటాయని హైడ్రా కమిషనర్ తెలిపారు. అన్‌ఆథరైజ్డ్, అన్‌అప్రూవ్డ్, అప్రూవ్డ్ లేఅవుట్ల స్థితిగతులు, వాటికి సంబంధించిన జీవోలను ఈ సదస్సులో పరిశీలించారు. ఎకరం స్థలంతో మొదలై, ఎంత విస్తీర్ణంలోనైనా లేఅవుట్లు వేసుకోవచ్చని పేర్కొన్నారు. పాత లేఅవుట్ల విషయంలో ఎదురవుతున్న ప్రధాన సమస్య రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకపోవడం. దశాబ్దాల క్రితం గ్రామ పంచాయతీలు అనుమతి ఇచ్చిన లేఅవుట్ల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకపోవడం వల్ల, తర్వాత తరం వారసులు పాసు పుస్తకాలు తెచ్చుకుని, ఆ స్థలాలను వ్యవసాయ భూమి పేరుతో ఆక్రమిస్తున్నారని సదస్సు గుర్తించింది. గ్రామ పంచాయతీ అనుమతి పొందిన పాత లేఅవుట్లలో కొన్ని ప్లాట్లు రెగ్యులరైజ్ అయితే, ఆ లేఅవుట్‌ను గుర్తించినట్లేనని, ఆ తర్వాత ఆ భూమిని వ్యవసాయ భూమిగా మార్చడం జరగదని స్పష్టం చేశారు. ఒకవేళ లేఅవుట్‌ను రద్దు చేయాల్సి వస్తే, అందులో ప్లాట్లు కొన్న వారి అనుమతితో మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. ప్రిలిమినరీ అప్రూవల్‌తో అమ్మకాలు జరపవచ్చని, అయితే లేఅవుట్ స్వభావం మారకూడదని సూచించారు.

### అక్రమ నిర్మాణాల తొలగింపునకు కఠిన చర్యలు

తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అన్‌ఆథరైజ్డ్ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సదస్సు అభిప్రాయపడింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పులపై కూలంకుషంగా చర్చించారు.

చెరువు పరిధిలో నిర్మించిన కట్టడాల విషయంలో నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేకుండానే తొలగించవచ్చని పేర్కొన్నారు. రహదారులు, పార్కులలో చేపట్టే అక్రమ నిర్మాణాలకు కూడా ఇదే వర్తిస్తుందని సూచించారు. అలాగే, రెగ్యులరైజ్ చేసిన ఇంటి స్థలాలు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తే, వాటిని రద్దు చేసే అధికారం కూడా ఉందని తెలిపారు. పాత, కొత్త లేఅవుట్లున్న సందర్భంలో, పాత లేఅవుట్లో రిజిస్ట్రేషన్లు జరిగితే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని, అలాగే ఫైనల్ లేఅవుట్ వచ్చాక ఎలాంటి మార్పులు చేయరాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588